



తెల్లవారుతున్నదని తొలికోడికూసింది. నిర్మలమ్మకు ఎప్పుడో మెలకువ వచ్చింది. నిద్రపట్టక అటూ ఇటూ కదులుతోంది. మధ్యమధ్య సరాయించి ఉమ్మివేస్తుంది. ఆమె మనసు అందోళనగా ఉంది.

'అంబా'అన్న ఆవు అరుపు మరోసారి వినిపించింది. ఆమెకు గుండెపిండినంత బాధకలిగింది. మూల్గుతూ లేచి కూర్చుంది. కోడలు అప్పుడే లేచి పనిలో మునిగిపోయినట్టుంది. వంటింట్లోనుండి శబ్దం వినిపిస్తున్నది. చేతికర్ర సాయంతో పెరట్లో ఉన్న పశువుల పాక దగ్గరకు చేరుకుంది నిర్మలమ్మ.

వారంరోజులుగా పాకలో లేచి నిలబడలేని స్థితిలో ఉన్నది ఆవు. అప్పుడప్పుడూ నాలుగు కాళ్ళు పార జాపి పక్కకి ఒరిగిపోతున్నది. కొద్దిసేపు కాళ్ళుముడుచుకుని తలపైకెత్తి దీనంగా చూస్తున్నది. ఒక్కొక్కప్పుడు లేవడానికి ప్రయత్నం చేస్తూ కూలబడిపోయి ముల్లెలా అలాగే ఉండిపోతున్నది.

ఆవు దగ్గరకు చేరుకుని ప్రేమగా గంగడోలును, నుదురును నిమిరింది నిర్మలమ్మ. ఆ స్పర్శకే పులకించిపోయినట్టు దాని ఒళ్ళంతా జలదరించింది. నిర్మలమ్మ వైపు దీనంగా చూసి చెవులను టపటపాడించింది ఆవు. ఆ కదలికకు జుమ్మని పైకి ఎగిరిన దోమలు మళ్ళీ దాన్ని చుట్టుముట్టాయి.

ఆవును చూస్తుంటే నిర్మలమ్మ హృదయం తరుక్కుపోతున్నది. అది పడుతున్న బాధ కంటే ఆమెను బాధపెడుతున్న మరోవిషయం కొడుకు మల్లేశం ప్రవర్తన. ఆవు కూలబడిపోయినప్పటి నుండి దానిపై ఎలాంటి శ్రద్ధ తీసుకోవడంలేదు. చెట్లమందులు పోయించమని చెప్పినా, డాక్టర్‌కు చూపించమని చెప్పినా తనను పిచ్చిదానిలా జమకడుతున్నాడు. కోడలైతే సరేసరి. ఎగతాళిగా నవ్వుతుంది.

దూరంగా ఉన్న పచ్చిగడ్డిని కర్రసహాయంతో ఆవు ముందుకు జరిపి దాని వీపు నిమిరింది నిర్మలమ్మ. దాని కళ్ళవెంట నీరు కారుతున్నాయి. ఏమయిందో తెలియదు. ఉన్నట్టుండి వారం రోజుల క్రితం కూలబడిపో

యింది. అప్పటినుండి లేవడంలేదు. ఆవు ఒక్కొక్క గడ్డి పరకను నములుతుంటే తృప్తిగా చూస్తూ పేడను తీసి పాకను శుభ్రం చేసింది నిర్మలమ్మ.

ఆవుకు ఎవరైనా మంత్రంగానీ వేశారా అన్న అనుమానం కలిగింది ఆమెకు. మనసులోనే తిట్టుకుంటూ ఇంట్లోకి వచ్చింది. కొడుకు ఇంకా నిద్రలేవకపోవడంతో ఆమెకు కోపం వచ్చింది. 'తల్లిలాంటి ఆవు కొట్టంలో పడిపోయి ఈగలు కొట్టుకుంటుంటే వీడికి చీమకుట్టినట్టయినా లేదు. ఏం మనిషి వీడు' అనుకుని కొడుకు దగ్గరకు వెళ్ళింది. చేతికర్రతో పొడుస్తూ అంది.

"మల్లేశా.. ఇయ్యాల్లనన్నా దానికింత మందో మాకో పెట్టియ్యిరా. దాని గోస చూడలేక పోతున్నాను. నువ్వు దాని అవ్వపాలే తాగిపెరిగావురా. దాని మూతికట్టి, కడుపు మాడ్చి నీకు పాలు పిండిపోశాను. దాని తల్లిపాలు, ఎంగిలిపాలుతాగినందుకైనా ఏదైనా చెయ్యాలి గదరా!"



మల్లేశం లేచికూర్చున్నాడు. కళ్ళునులుముకుంటూ తల్లివైపు చూశాడు. నిద్రచెడగొట్టినందుకు అతడికి కోపంగా ఉంది. ఏదో అనబోతుండగా అతడి భార్యవచ్చింది. అత్తవైపు భర్తవైపు మార్చిమార్చి చూసి ఎగతాళిగా అన్నది.

"ఏమిటత్తా.. అది కన్న బిడ్డ అయినట్టు తల్లడిల్లిపోతున్నావు. అది పశువు, పైగా ముసలిదయింది."

కోడలు మాటలు విని నిస్సత్తువగా కూలబడిపోయింది నిర్మలమ్మ. ప్రతిరోజూ కొడుకుతో చెబుతూనే ఉంది. అతడు వింటూనే ఉన్నాడు. తల్లిమాటల్ని తేలిగ్గా తీసుకుంటున్నారు. పైకి అనడంలేదుకానీ అవిపిచ్చి ఆలోచనలు అనుకుంటున్నాడు. లేచి నిలబడుతూ అన్నాడు.

"అవ్వా... అది ముసలిదైపోయిందని ఎన్నిసార్లు చెప్పానే. మందులు మాకులు దండగ. ఇయ్యాల్లనో రేపో సచ్చిపోతుంది. దానికి ఖర్చుపెట్టడమేమిటే?"

అతడివైపు దెబ్బతిన్నట్టుగా చూసింది నిర్మలమ్మ. ఆమెకు దుఃఖం పొంగుకువచ్చింది. కొడుకువైపు అసహ్యంగా చూస్తూ అడిగింది.

"రేపు నేను కూలబడిపోయినా అట్లనే అంటావుగదరా..?"

తల్లివైపు విచిత్రంగా చూసాడు మల్లేశం. ఆమె ఎందుకు అంతగా మధనపడిపోతుందో అర్థంకాలేదు. ఏదో చెప్పబోయి తల్లిమొహంలో ప్రస్ఫుటమవుతున్న కోపాన్ని చూసి ఆగిపోయాడు. దూరంగా ఉన్న కోడలు మాత్రం అందరికీ వినపడేట్టుగా గొణుక్కుంది.

"అదీ నువ్వు ఒకటేనా..? అదంటే పశువాయె. పశువు మనిషి ఒక్కటే అయితరా..? మనుషులు కూలబడితే మందులు ఇప్పించలేని పాపాత్ములలెక్కన కనబడుతున్నామా ఏందీ..?"

కోడలువైపు కోపంగా చూసి అన్నది నిర్మలమ్మ. "మనిషిది ప్రాణంగానీ పశువుది ప్రాణంకాదా ఏందీ...? అది మీకు బండచాకిరీ చేసింది. దున్నేందుకు నాలుగు ఎడ్లను ఇచ్చింది. రెండింటిని అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. రెండింటితో ఇప్పుడు దున్నుకుంటున్నారు. కరువుకాలంలో పాలుతాగినారు. అన్నం ఉన్నా లేకపోయినా పాలతోనే కడుపునింపుకుని ప్రాణం నిలుపుకున్నారు. మీకుపని ఎక్కువ ఉన్నప్పుడు పాడి ఆవు అని చూడకుండా నాగలి కట్టి దున్నుకున్నారు. పిడికెడు గడ్డి మేసి బండచాకిరి చేసి కూలబడితే, పాలు తాగినందుకైనా దాని బాగోగులు చూడవురా."

ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అది చూసి మౌనంగా బయటకు నడిచాడు మల్లేశం. అరగంటలో చెట్ల వైద్యుడిని వెంట బెట్టుకుని వచ్చాడు. అదివరకే ఆవును గోరువెచ్చని నీటితో కడిగి పొడిగుడ్డతో తుడిచింది నిర్మలమ్మ. ఆవుమీద ఆమెకున్న ప్రేమాభిమానాల్ని చూసి ఆశ్చర్యపోయాడు వైద్యుడు. ఆవును పరీక్షించి పెద్దగురవింద ఆకురసం పిండిపోయమని చెప్పి వెళ్ళాడు.

కొడుకుకంటే ముందే ఆకుని వెదికితెచ్చింది నిర్మలమ్మ. ఆకులో ఉప్పు కలిపి దంచి రసం పిండింది. నోట్లో గొట్టంపెట్టి పోసి ప్రేమగా వెన్ను నిమిరింది.

నాలుగు రోజులు గడిచాయి. రోజు మూడు పూటలా ఆకురసం పిండిపోస్తుంది. ఒకరోజు మాత్రమే ఆకురసం పిండిపోసిన మల్లేశం తల్లే ఆ పని చేయడంతో మానుకున్నాడు. వైద్యుడికి చూపించి మందులు ఇప్పించాలని ఉన్నా నోరు తెరిచి అడిగితే కొడుకు ఏమంటాడోనని

## ఇన్ని మార్పులా?

బాలీవుడ్ సినీనిర్మాత రాజీవ్‌రాయ్ కొత్తచిత్రం గురించి రకరకాల వార్తలు వినబడుతున్నాయి. ముందు సునీల్‌శెట్టి అందులో ఓ హీరో



అన్నారు. అతనుండగా అక్షయ్‌కుమార్ మరో హీరోగా వచ్చాడు కాని, బాబీ దేవల్ కూడా వున్నాడన్నారు.

ఆ తరువాత హృతిక్‌రోషన్ వస్తే అక్కీ పూర్తిగా తప్పుకున్నాడు. ఎందుకంటే అతనికన్నా హృతిక్‌రోషన్ పాత్ర నిడివి ఎక్కువట. బాబీ రాగానే హృతిక్ తప్పుకున్నాడు. ఇప్పుడా పాత్రను అర్జున్‌రామ్‌పాల్ చేస్తున్నాడు.

ఆ మాటే అడిగితే, "అక్షయ్‌కు డేట్ల సమస్య వచ్చి కుదరలేదు. భవిష్యత్తులో అక్కీతో తప్పకుండా ఓ చిత్రం చేస్తాను" అన్నారు రాజీవ్‌రాయ్.

అక్షయ్‌కుమార్ ఎందుకు తప్పుకున్నాడో తెలీదంటూనే రాజీవ్ తన చిత్రానికెవరెవరు పనికొస్తారో తనకు తెలుసంటున్నారు. అంతా గందరగోళంగా లేదూ?

## అక్షయ్‌కుమార్‌తో 'మినీ ఇంటర్వ్యూ

దీపామెహతా చిత్రం 'వాటర్' ఒప్పుకుని అందరికీ ఆశ్చర్యం కలిగించారెందుకని?



నేనామె అభిమానిని. ఆమెతో చిత్రం చేయటం నాకిష్టం, అంతే!

'జాన్వర్'లో నిజంగానే అందవికారంగా కనబడ్డారా?

స్క్రిప్టుకు తగినట్లు చేశాను. నమ్మకపోతే సినిమా చూడండి. అబ్బాస్–మస్తాన్ చిత్రం చేస్తున్నాను. అందులోనూ విభిన్నంగానే కనబడతాను.

అలా కనబడే స్థాయికొచ్చారా?

ఒకప్పుడు డబ్బుకోసం వచ్చిన ప్రతి సినిమానూ ఒప్పుకున్నాను. ఇవాళ డబ్బు తగినంత వుంది. ఇక విభిన్నధోరణుల పాత్రలు చేయాలనివుంది, చేస్తున్నాను.

శిల్పా, మీరూ విడిపోతున్నారా?

ఆమె భాష తుళు మాట్లాడుతూనేవున్నాగా! కనుక విడిపోవడం లేదు!

భాష గుర్తుంటే భామా గుర్తున్నట్లేనా?

## ఏడవటం మాత్రమే గుర్తుంది!

ఇది శ్రీదేవి బాల్యం సంగతి. బాలనటిగా సినీరంగంలోకి అడుగుపెట్టిన శ్రీ, ఆనాటి సంగతులు గుర్తుకు తెచ్చుకుంటూంది. చెల్లెలు బడికెళ్లేది. శ్రీకి వెళ్లటానికి అవకాశవుండేది కాదు. ఎందుకంటే శ్రీ తల్లి విడాకులు తీసుకుని కుటుంబపోషణ కోసం శ్రీదేవి మీదే ఆధారపడ్డ రోజులవి. "నేను షూటింగులకు వెళ్లే సమయంలో తక్కిన పిల్లలంతా ఆడుకుంటూ, చదువుకుంటూ, కబుర్లు చెప్పుకుంటూ హాయిగా గడిపేవారు. మరి నేను మాత్రం ఎందుకలా వుండాల్సివచ్చిందో అర్థమయ్యేది కాదు. మొండికేసి వెళ్లనంటే తన్నులు తిని ఏడవటం మాత్రం గుర్తుంది" అంటూంది శ్రీ. పరిస్థితులిప్పటికి అర్థమయ్యాయనీ, కాని ఆమె పోగొట్టుకున్న బాల్యంలోని మాధుర్యం మరి రాదు కదా!



## డైరెక్టరు గొప్పవాడు!

'పుకార్' చిత్రంలో అనిల్‌కపూర్, మాధురీనేనే (ఈమె మరెవరో కాదు, మన మాధురీదీక్షితే!) హీరో హీరోయిన్లు. మాధురి ముందు నీ పాత్ర కనబడదేమో, అటువంటి పాత్రను ఎందుకు ఎంచుకున్నావని నమ్రతా శిరోద్కర్‌ను అడిగితే, "రాజ్‌జీ (రాజ్‌కుమార్ సంతోషి) దర్శకులనే ఒప్పుకున్నాను. అలాంటి దర్శకుడి దగ్గర పని చేయడంవల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. తప్పక నన్ను మాధురితో జనం పోలుస్తారని తెలుసు. చాలా బాగా వచ్చింది 'పుకార్' చిత్రం.



దీని విడుదల కోసం ఎదురుచూస్తున్నాను" అంది నమ్రత. బాగా నటిస్తూంటే ఎవరైనా పిలిచి మరీ అవకాశాలిస్తారని కూడా నమ్రత అభిప్రాయం.

ప్రస్తుతం ఐదు చిత్రాలున్నాయిట నమ్రతకు. సెభాష్ నమ్రతా, ఆ మాత్రం ఆత్మవిశ్వాసం వుండాల్సిందే!

ఊరకుంది నిర్మలమ్మ. ఐదవనాడు పొద్దున పాకలోకివస్తూనే ఆశ్చర్యంతో నోరుతెరిచింది. ఆనందంతో ఆమె తనువు పులకరించిందిపోయింది. వెంటనే కొడుకును పిలిచింది.

"మల్లేశా.. ఓరిమల్లేశా.. ఆవు తేరుకుందిరా. నడుస్తుంది. గడ్డి కూడా మేస్తుంది" అంటూ ఆవును ప్రేమగా నిమిరింది.

ఆ మాటలు విని నవ్వుకుంది కోడలు. ఆమె అంతకుముందే ఆవును చూసింది. ఎవరికీ చెప్పాలనిపించలేదు అత్తవైపు చూస్తూ అన్నది.

"చచ్చిపోయిన మనిషి లేచినంత సంబరపడుతుంది. లేచి నాగలి దుంతదా! పాలిత్తదా! మళ్ళీ ఈనుతదా!"

ఆ ఆనందంతో కోడలు మాటల్ని పట్టించుకోలేదు నిర్మలమ్మ. దాని కాళ్ళను తలను కొమ్ముల్ని ప్రేమతో నిమురుతుంది.



మల్లేశం నమ్మలేనట్టుగా బయటకు వచ్చి చూశాడు. అతడి కళ్ళు మెరిసాయి. ఆనందం పట్టలేక మెడచుట్టూ చేతులువేసి ఆవును కౌగిలించుకున్నాడు. కొడుకును చూసి 'పిచ్చి సన్నాసి' అనుకుంది నిర్మలమ్మ.

అతడు ఆదరబాదరాగా బయటకు వెళ్ళాడు. డాక్టరునో చెట్లమందిచ్చిన వైద్యుడినో తీసుకొస్తాడు కాబోలు అనుకుంది.

అరగంటలో దళారీని వెంటబెట్టుకునివచ్చాడు మల్లేశం. అతడితో బేరం కుదుర్చుకున్నాడు పలుపువిప్పి ఆవును అదిలిస్తుండగా వారి మాటలు చెవినపడి బయటకు వచ్చింది నిర్మలమ్మ.

"మల్లేశా... ఏంటిదిరా. ఆవును కోతకు అమ్ముతున్నావురా...?" ఆగ్రహంగా అడిగింది. కోపంతో ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి. ఆమె కోపాన్ని చూసి క్షణంపాటు వణికిపోయాడు మల్లేశం.

"ఇది కూలబడితే కొనడానికి ఎవరూ ముందుకురాలేదు. మన అదృష్టం బాగుండి లేచింది. మంచిధర పలికింది అమ్మకమేంచెయ్యమన్నావు. దీనిని మనమేం చేసుకుంటం" తల్లికి సర్దిచెబుతున్నట్టుగా చెప్పాడు మల్లేశం.

కోపంగా దళారి చేతుల్లోంచి పలుపును లాక్కుని దానిమెడకు ముడివేస్తూ "ఏందిరా.. నాలుగు గడ్డిపోచలు వేయడమే నీకు బరువైతుందా...? గడ్డివేసినంతమేరకు పేడ ఇస్తుంది కదరా. రేపు నన్ను ఎవడైనా అమ్మమంటే అమ్మేస్తావు కదరా" అంది

తల్లివైపు విసుగ్గా చూశాడు మల్లేశం. దళారి ముందు తల్లి అలా మాట్లాడడంతో అవమానంగా ఫీలయ్యాడు. "నీతో వచ్చిన చిక్కే ఇది. ఏ విషయం మాట్లాడినా నీమీదికి దెత్తవు. అది పశువు. మనం మనుషులమంటే దానిది ప్రాణంకాదా అంటావు. ఎడమంటే కుడి అంటవు. కుడి అంటే ఎడమ అంటవు.." అంటూ విసుగ్గా అక్కడినుండి కదిలాడు.

మంచిబేరం పోతున్నందుకు అతడికి, మంచి సరుకుపోతున్నందుకు దళారీకి బాధగా ఉంది. తల్లితో వాదం పెట్టుకుంటే లాభం లేదనుకుని దళారీతో చాటుగా ఏదో చెప్పాడు. అతడు నవ్వుతూ తలఊపి వెళ్ళిపోయాడు.

ఆరోజు మల్లేశం ఆవుకు పచ్చగడ్డి కోసుకురాలేదు. కర్ర సాహాయంతో మెల్లిగా వెళ్ళి చేతయినంత కోసుకువచ్చి ఆవుకు వేసింది. పల్లి పిండి తెచ్చి ఉప్పుతో కలిపి పెట్టింది. తవుడు నీళ్ళు కలిపి పెట్టింది.

తల్లినిద్రపోయిందని నిర్ధారించుకున్నాక అర్ధరాత్రి లేచాడు మల్లేశం. దళారీని తీసుకువచ్చాడు.

తెల్లవారాక తెలిస్తే ఏంచేస్తుంది. నాలుగు తిడుతుంది. మహాఅయితే రెండురోజులు భోజనం చేయదు. నాలుగురోజులు మాట్లాడదు. అంతేగదా అనుకున్నాడు. పాకలోనే కన్నుమూస్తే తనకు వచ్చే లాభం ఏముంటుంది. పైగా ముసలిది. మళ్ళీ కూలబడితే ఎవరూ కొనడానికి ముందుకురారు అనుకున్నాడు.

చీకట్లో ఆవును లేపడానికి ప్రయత్నించాడు. అదిలేవలేదు. తోక విరిచి చూశాడు. కదలికలేదు. అనుమానం వచ్చి ముక్కువద్ద చేతిని ఉంచి చూశాడు.శ్వాస ఆడడంలేదు. తను అటూ ఇటూ కదిపి చూశాడు. దోమలు జుయ్యిమని లేచి మళ్ళీ వాలాయి. ఆవు నిర్జీవంగా పడి ఉంది.

●